క్లుప్తంగా

నేడు జ్యోతిరావుపూలే విగ్రహావిష్కరణ

గోదావరిఖని: ఆర్జీ–1 ఏరియా జీడీకే–5 ఓసీపీపై శుక్రవారం మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు సింగరేణి బీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఎంపీ ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్, సింగరేణి సీఅండ్ఎండీ బలరాం, నాయకులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారని సింగరేణి బీసీ సంఘం నాయకులు వసంత్‌కుమార్, పంజాల శ్రీనివాస్, పెరుమాళ్ల శ్రీనివాస్, దీటి చంద్రమౌళి తెలిపారు.

జూలపల్లి: బాలరాజుపల్లె గ్రామంలో జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద శుక్రవారం నిర్వహించే జయంతికి తరలివచ్చి విజయవంతం చేయాలని ఉప సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు ఆడువాల తిరుపతి కోరారు.

సభకు తరలిరావాలి

గోదావరిఖని: బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. గురువారం పలు ప్రాంతాల్లో వాల్ రైటింగ్ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరై దిశానిర్దేశం చేస్తారని అన్నారు. కార్యక్రమంలో జేవీ రాజు, పాముకుంట్ల భాస్కర్, ఇరుగురాళ్ల శ్రావణ్, చింతకింది సంపత్, బుర్ర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రైతు మహోత్సవ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఓదెల: రైతు మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈనెల 11 నుంచి 14 వరకు హైదరాబాద్‌లోని నాంపల్లిలో జరిగే ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు అధిక సంఖ్యలో రైతులు తరలిరావాలని వ్యవసాయాధికారి భాస్కర్ కోరారు. గురువారం ఓదెల వ్యవసాయ కార్యాలయంలో మాట్లాడారు. రైతులు వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఎదుర్కొంటున్న పలు సమస్యలకు పరిష్కారం సూచిస్తారన్నారు.

ప్రైవేట్ పాఠశాల ఎదుట ఆందోళన

రామగిరి: సెంటినరీకాలనీకి చెందిన ఓ ప్రైవేట్ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, అధిక ఫీజు రద్దు చేయాలనే డిమాండ్‌తో గురువారం వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. సింగరేణి ఒప్పందాన్ని రద్దు చేయాలని, సింగరేణి ఆధ్వర్యంలో సీబీఎస్ఈ పాఠశాల ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

పెద్దపల్లిరూరల్: జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కుమార్ కోరారు. కలెక్టరేట్ ఎదుట గురువారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఏవో శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్లు కేటాయించాలని కోరారు. నాయకులు ప్రసాద్, అవినాష్, శ్రీనివాస్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ స్వాముల పాదయాత్ర

ఎలిగేడు: సుల్తాన్‌పూర్ గ్రామం నుంచి హనుమాన్ స్వాములు గురువారం పాదయాత్ర ప్రారంభించారు. కొండగట్టు వరకు పాదయాత్ర చేస్తామన్నారు. హరీశ్‌గౌడ్, కొముర‌య్య, అంజయ్య, రాజేశం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ఓదెల: గుంపుల, ఇందుర్తి, గూడెం గ్రామాల్లో ఎస్సై రమేశ్ ఆధ్వర్యంలో గురువారం వాహనాలను తనిఖీ చేశారు. ఆయా గ్రామాల మీదుగా కాల్వశ్రీరాంపూర్, సుల్తానాబాద్ వైపు వెళ్లే అనుమతి లేని పలు వాహనాలకు జరిమానా విధించారు.

కార్యదర్శిపై ఫిర్యాదు

ముత్తారం: ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ సామగ్రి దొంగిలించిన కేసులో అప్పటి పంచాయతీ కార్యదర్శి శ్యాంప్రసాద్ కేసు ఉపసంహరణపై గురువారం హైదరాబాద్‌లో పంచాయతీరాజ్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు మాజీ సర్పంచ్ సముద్ర రమేశ్ తెలిపారు. దొంగిలించిన వ్యక్తిని కాపాడడానికి కేసు విత్‌డ్రా అయిన కార్యదర్శిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.

మెరుగైన వైద్యం అందించండి

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని 49వ డివిజన్ అధ్యక్షుడు రియాజ్ అత్తమ్మ కొన్ని రోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ బాధితురాలిని పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలందించాలని నిమ్స్ హాస్పిటల్ యాజమాన్యానికి సూచించారు. కాంగ్రెస్ కార్యకర్తలున్నారు.

ఆహ్వాన పత్రిక అందజేత

రామగుండం: అంబేడ్కర్ జయంతి పురస్కరించుకొని గురువారం అంతర్గాం ఎంపీడీవో బైరి వేణుమాధవ్‌కు జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇండిబిల్లి రవీందర్ ఆహ్వాన పత్రికను అందజేశారు. నాగమయ్య, కాంపెల్లి నర్సయ్య, సాదనాల మోహన్‌రావు, మురుగేషన్ రాజేశ్ తదితరులున్నారు.



తహసీల్దార్ పాఠాలు

కాల్వశ్రీరాంపూర్: తహసీల్దార్ జగదీశ్వర్‌రావు గురువారం ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పాఠాలు చెప్పారు. ఊశన్నపల్లె ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు గణితంలో మెళకువలు నేర్పించారు. తాను రాసిన పుస్తకాన్ని హెచ్ఎం సమ్మయ్యకు అందించి విద్యార్థులతో చదివించాలన్నారు. హెచ్ఎం సమ్మయ్య, ఉపాధ్యాయులున్నారు.



ప్రారంభానికి సిద్ధం

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని రోడ్డు భవనాల శాఖ అతిథి గృహం ప్రారంభానికి సిద్ధమైంది. కలెక్టర్ ఆదేశంతో మహిళా సంఘాల ప్రతినిధులు ఇటీవల స్టిచ్చింగ్‌లో శిక్షణను పూర్తి చేసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మహిళా సంఘాలకు బట్ట రావడంతో స్టిచ్చింగ్ చేసి పాఠశాలలకందించి జీవనోపాధి పొందేందుకు ఆర్‌అండ్‌బీ ఈ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. బస్టాండ్ సమీపంలో ఉండడంతోపాటు అన్ని రకాల సౌకర్యం ఉండడంతో ఎంపిక చేసినట్లు తెలిసింది. రంగులు పూర్తయితే పనులు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే చుట్టుపక్కల పిచ్చిమొక్కలను తొలగించడంతోపాటు కాల్చివేశారు. చదును చేశారు.



శ్రీసీతారాముల రథయాత్ర

రామగుండం: అబాది రామగుండంలో శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణోత్సవం తర్వాత పంచాహ్నిక నవరాత్రోత్సవాల్లో భాగంగా గురువారం రథోత్సవం వైభవంగా జరిగింది. శ్రీసీతారామచంద్రస్వాముల ఉత్సవ విగ్రహాలను రథంపై పెట్టి కోలాటాలు, డప్పుచప్పుళ్లు, భజనలతో ఊరేగింపు నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో పాల్గొన్నారు. పూజారులు మారుపాక రాజేందర్‌శర్మ, కమ్మల నారాయణశర్మ, చంద్రశేఖరశర్మ తదితరులున్నారు.

భారీ చెట్లు నరికివేత

సుల్తానాబాద్: సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్న భారీ వృక్షాలను గురువారం నరికేశారు. రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా చెట్లను నరికేసేందుకు రోడ్లు భవనాల శాఖ అధికారులు జిల్లా ఫారెస్ట్ అధికారులకు సిఫారసు చేశారు. సిఫారసు మేరకు ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఒక చెట్టు నరికేయడానికి రూ.500 చెల్లిస్తే సరిపోతుంది. నిబంధన ప్రకారం రూ.500 చెల్లించి భారీ వృక్షాలను నరికేశారు. ఆ వృక్షాలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెట్ల సంవత్సరంతోపాటు దానికి ఆదాయం ఆయా శాఖలకు డబ్బులు జమ చేసిన తర్వాతే నరికేయాల్సి ఉంటుంది. అదేం లేకుండా కాంట్రాక్టర్ నిబంధనలు ఉల్లంఘించి, వాల్టా చట్టాన్ని ఉల్లంఘించి చెట్లను నరికేసి సొమ్ము చేసుకుంటున్నట్లు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్, డీడీవో రమాదేవిని వివరణ కోరగా.. చెట్లను కోసేందుకు అనుమతి తీసుకున్నారే తప్ప ప్రభుత్వ ఆసుపత్రి డెవలప్‌మెంట్‌కు ఎలాంటి డబ్బులు చెల్లించకుండానే నరికేశారని, దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. రహదారి వెంబడి ఇరువైపులా రూ.లక్షల విలువ చేసే వృక్షాలను నరికేసి అక్రమార్జనకు పాల్పడుతున్నారని పర్యావరణ ప్రేమికులు ఆరోపిస్తున్నారు.



సుల్తానాబాద్ ప్రభుత్వాసుపత్రిలో చెట్లను కోసి ట్రాక్టర్‌లో తీసుకెళ్తున్న కార్మికులు



సుల్తానాబాద్: సుభాష్‌నగర్‌కాలనీలో రోడ్డుకడ్డంగా ట్రాన్స్‌ఫార్మర్‌ను విద్యుత్ అధికారులకు చెప్పినా పట్టించుకోకుండా వేస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ప్రమాదకరంగా మారే అవకాశమున్నందున పక్కన వేసి ప్రజలు, కాలనీవాసులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరుతున్నారు. అడ్డంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ తొలగించాలని ప్రశ్నించినందుకు విద్యుత్ నిలిపివేశారని ఆరోపించారు. ఉన్నతాధికారులు విచారణ చేసి దాన్ని తొలగించాలని కోరుతున్నారు.

విరాళాలు సేకరణ

రామగుండం: సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు బీటీ రణదివె జయంతి పురస్కరించుకొని ఈనెల 6 నుంచి 24 వరకు సామాజిక న్యాయ సాధన వారోత్సవాలను నిర్వహిస్తున్నామని సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం.రామాచారి తెలిపారు. వారోత్సవాల నిర్వహణకు గురువారం ఆర్థిక వనరుల సమీకరణ చేపట్టారు. రామగుండం రైల్వే షెడ్‌లో కార్మికుల నుంచి సామాజిక ఉద్యమ సంఘీభావ నిధి సేకరించారు. భిక్షపతి, తిరుపతి, యాసిన్, సరళ, సతీశ్, రాజు, అమృత తదితరులున్నారు.

జ్యోతినగర్: సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సామాజిక ఉద్యమ సంఘీభావ నిధిని సేకరించారు. ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు లేబర్ గేట్ వద్ద సీఐటీయూ అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గీట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఎండీ షమీం, హనుమయ్య, విజయ్, రవి, శంకరాచారి, మల్లయ్య, సంపత్, ప్రభాకర్‌రెడ్డి, జూల శ్రీనివాస్, భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.



రామగుండం: విరాళాలు సేకరిస్తున్న సీఐటీయూ ప్రతినిధులు

రైల్వే స్టేషన్ సందర్శన

రామగుండం: అమృత్ భారత్ పథకంలో భాగంగా రామగుండం రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనుల పురోగతిని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి పరిశీలించారు. బీజేపీ జాతీయ కమిటీ పిలుపు మేరకు గావ్ చలో, బస్తీ చలో కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి, అంతర్గాం మండల అధ్యక్షుడు బోడకుంట సుభాష్, మేర్గు హన్మంతుగౌడ్ తదితరులున్నారు.

గోదావరిఖని: చిరు వ్యాపారస్తులే దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి అన్నారు. రామగుండం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. శ్రీత్రిలింగరాజ రాజేశ్వరస్వామి ఆలయం వద్ద పూజ నిర్వహించి గుడి పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. మేరుగు హన్మంతుగౌడ్, కోడూరు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్: పేదరిక నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు చలో బస్తీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని సుభాష్‌నగర్‌లో సందర్శించి మాట్లాడారు. కూకట్ల నాగరాజుయాదవ్, మహేందర్‌యాదవ్, మిట్టపల్లి ప్రవీణ్, నాగేశ్వర్, ఎల్లన్న, రాజు తదితరులున్నారు.



రామగుండం: రైల్వే స్టేషన్‌లో కర్రె సంజీవరెడ్డి తదితరులు

బీజేపీ జెండా ఎగరాలి

రామగుండం: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గావ్ చలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతీ గల్లీలో బీజేపీ పతాకం ఎగరాలని అంతర్గాం మండల అధ్యక్షుడు బోడకుంటి సుభాష్ అన్నారు. గురువారం అంతర్గాం మండల కేంద్రంలో బీజేపీ క్రియాశీల కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. బూత్ అధ్యక్షుడు బాలసాని సత్యం గౌడ్, మాడ అనిల్‌రెడ్డి, కందుల సత్తయ్య, తమ్మన వేణి మల్లేశ్, కొల్లూరి లక్ష్మణ్, లగిశెట్టి తిరుపతి, శాఖాపురం కుమార్, పసుల రాజశేఖర్ తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

గోదావరిఖని: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వేల్పుల కుమారస్వామి డిమాండ్ చేశారు. స్థానిక యూనియన్ కార్యాలయంలో గ్యాస్ సిలిండర్‌తో నిరసన తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్యాస్ ధరలను అనేకసార్లు పెంచారన్నారు. పట్టణ కార్యదర్శి మల్లు స్వరాజ్యం, మేదరి సారయ్య, రాజమౌళి, సృజన, స్వప్న, సరిత, రజిత, సులోచన, ఓదెలు, సుగుణ, స్వరూప, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

పాలకుర్తి: కన్నాల గ్రామానికి చెందిన కొల్లూరి రాయమల్లు(73) అనే వృద్ధుడు గురువారం చికిత్స పొందుతూ మృతిచెందినట్లు బసంత్‌నగర్ ఎస్సై స్వామి తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. రాయమల్లు భార్య ఏడేళ్ల క్రితం అనారోగ్యంతో మృతిచెందింది. మృతుడి కుమారుడు గోపాల్ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నివాసముంటున్నాడు. భార్య మృతిచెందినప్పటి నుంచి కుమారుడి ఇంటికెళ్లకుండా స్థానికంగానే ఒంటరిగా నివసిస్తున్న రాయమల్లు మనోవేదనతో బుధవారం సాయంత్రం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి కుమారుడు గోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

అణచివేసేందుకే ఆపరేషన్ కగార్

పెద్దపల్లిరూరల్: ఆదివాసీల హక్కులను హరించి వారిని అణచివేయాలన్న దురాలోచనతోనే కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఆపరేషన్ కగార్ సాగిస్తోందని ఆదివాసి హక్కుల సంఘీభావ పోరాట వేదిక కన్వీనర్ ముడిమడుగుల మల్లన్న, విశ్వనాథ్, లక్ష్మణ్ ఆరోపించారు. పెద్దపల్లిలోని అమరవీరుల స్తూపం వద్ద గురువారం సంఘీభావ పోరాట వేదిక కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కరీంనగర్‌లో ఈనెల 20న తలపెట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. నాయకులు మార్వాడి సుదర్శన్, బాలసాని రాజయ్య, బాపన్న, సదానందం, గుమ్మడి కొమురయ్య, బాపు, రవీందర్, వినోద్, రవి, ఎరుకల రాజన్న, రాజు తదితరులున్నారు.

రాజాపూర్‌లో జైబాపు, జైభీం, జైసంవిధాన్

రామగిరి: రాజాపూర్ గ్రామంలో గురువారం జైబాపు, జైభీం, జైసంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి రాహుల్‌గాంధీ జైబాపు, జైభీం, జైసంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క, మండల అధ్యక్షుడు రోడ్డ బాపన్న అన్నారు. కండె పోచం, మాటేటి రవి, కలవేన శ్రీకాంత్, శ్రీనివాస్, వెంకటి పాల్గొన్నారు.

విద్యార్థులకు అనుకూలంగా డ్రెస్సులు కుట్టాలి

సుల్తానాబాద్: కొలతల్లో తేడా లేకుండా విద్యార్థులకనుకూలంగా కొలతలు తీసుకున్న మాదిరిగానే కుట్టాలని మెప్మా డీపీఎం సతీశ్‌కుమార్ సూచించారు. గురువారం పట్టణంలోని పూసాలలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షణ పొందిన మహిళా సంఘాల సభ్యులు విద్యార్థుల నుంచి కొలతలు తీసుకోవడాన్ని తనిఖీ చేశారు. స్వరూపరాణి తదితరులున్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

రామగుండం: కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ అంతర్గాం మండల కేంద్రంలో గురువారం సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్, ప్రజాపంథా ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న మాట్లాడారు. ప్రజాపంథా జిల్లా నాయకుడు రమేశ్, గొల్లపల్లి చంద్రయ్య, కోడిపుంజుల లక్ష్మి, కట్ట తేజేశ్వర్, తీగుట్ల రాములు, మార్త రాధ, మల్లన్న, రాజన్న, శంకరయ్య తదితరులున్నారు.

ప్రభుత్వ భూముల కబ్జాలపై నిఘా పెట్టండి

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలపై సమగ్ర నివేదిక రూపొందించాలని గురువారం తహసీల్దార్ తూమ్ రవీందర్‌పటేల్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

సమాచారం

నేడు ఖని బార్ అసోసియేషన్‌కు ఎన్నికలు

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని బార్ అసోసియేషన్‌కు శుక్రవారం ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 8 గంటల నుంచి ఒంటి గంట వరకు ఓటింగ్ జరగనుంది. మధ్యాహ్నం 3 గంటల నుంచి ఓట్ల లెక్కింపు, అనంతరం ఫలితాలు ప్రకటించనున్నారు. 207 మంది లాయర్లు ఓటర్లుండగా.. 15 పోస్టుల్లో 4 జూనియర్ ఎగ్జిక్యూటివ్, ఒక ఉమెన్ ఎగ్జిక్యూటివ్, ఒక లేడీ ప్రతినిధి పోస్టులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన పోస్టులకు ఎన్నికలు జరగనున్నాయి. అధ్యక్ష పదవికి బల్మూరి అమరేందర్‌రావు, తౌటం సతీశ్, కిషన్‌రావు, వేల్పుల మురళీధర్‌రావు, సీహెచ్ శైలజ, మేడ చక్రపాణి, ప్రధాన కార్యదర్శి పదవికి గుళ్ల రమేశ్, శితకారి చంద్రశేఖర్, ఎస్.సంజయ్‌కుమార్, రాంటెంకి శ్రీనివాస్, కోశాధికారి పదవికి ఉమర్, కె.వెంకటేశ్ పోటీ పడనున్నారు. ఎన్నికల అధికారిగా కొసన శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా బి.అనిల్‌కుమార్ వ్యవహరించనున్నారు.

నేడు శకటోత్సవం

జూలపల్లి: పెద్దాపూర్ శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం స్వామివారికి శకటోత్సవం నిర్వహించేందుకు ఆలయ ఈవో సదయ్య ఏర్పాట్లు పూర్తి చేశారు. రథోత్సవం ముందు రోజు ఆలయ పరిసర గ్రామాల రైతులు తమ ఎడ్లబండ్లు, ట్రాక్టర్లను సుందరంగా అలంకరించి ఆలయం ఉన్న గుట్ట చుట్టూ ప్రదక్షిణ చేస్తారు.

బాలికపై అత్యాచారయత్నం

జూలపల్లి(ఎలిగేడు): మండలంలోని ఓ గ్రామంలో గురువారం సాయంత్రం బాలికపై అత్యాచారయత్నం జరిగింది. గ్రామానికి చెందిన ఓ యువకుడు చిన్నారి(5)పై అత్యాచారయత్నానికి ఒడిగట్టాడు. పోలీసుల కథనం ప్రకారం.. ఓ గ్రామానికి చెందిన దంపతులు తమ కూతురును ఇంటి వద్ద వదిలి తాము పనులకు వెళ్లారు. దీంతో చిన్నారికి మాయమాటలు చెప్పి ఆ యువకుడు అత్యాచారానికి యత్నించాడు. భయపడిన బాలిక తన ఇంటికి పరుగెత్తుకు వెళ్లింది. తల్లిదండ్రులు ఇంటికి రాగానే విషయం తెలిపింది. ఈమేరకు బాధిత కుటుంబసభ్యులు జూలపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సనత్‌కుమార్ తెలిపారు.

మత్తు పదార్థాలను నిర్మూలిద్దాం

పెద్దపల్లిరూరల్: డ్రగ్స్, మత్తు పదార్థాల వాడకంతో కలిగే అనర్థాలపై యువతకు అవగాహన కల్పించి వాటిని నిర్మూలించాల్సిన అవసరముందని మత్తు పదార్థాల నిరోధక కమిటీ కోఆర్డినేటర్ మురళి అన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సయ్య పాల్గొని మాట్లాడారు. డ్రగ్స్ నిరోధక కమిటీ సభ్యుడు నారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మురళి, ప్రిన్సిపాల్

సింగరేణి వార్తలు

సదస్సును విజయవంతం చేయాలి



కార్మికులతో నాయకులు

గోదావరిఖని: నగరంలో ఈనెల 20న నిర్వహించే యువ కార్మికుల సదస్సును విజయవంతం చేయాలని ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ కోరారు. గురువారం ఆర్జీ–1 ఏరియా జీడీకే–2,2ఏ గనులపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐటీయూసీ గుర్తింపు కార్మిక సంఘంగా గెలిచిన తర్వాత కార్మికుల సమస్యల్ని పరిష్కరించామన్నారు. కేంద్రప్రభుత్వ విధానాలతో సింగరేణికి కొత్త గనులు వచ్చే అవకాశం లేదని, అవి వస్తేనే యువ కార్మికులకు ఉద్యోగ భద్రత ఉంటుందన్నారు. కొత్త గనుల కోసం, భవిష్యత్‌లో యువ కార్మికుల ఉద్యోగ భద్రత కోసం ఏఐటీయూసీ చేసే పోరాటాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. నాయకులు రంగు శ్రీను, బోగ సతీశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఈపీ ఆపరేటర్లకు గ్రేడ్ సెలక్షన్ టెస్ట్

రామగిరి: ఆర్జీ–3 ఏరియా వీటీసీలో ఆర్జీ రీజియన్‌లోని ఈపీ ఆపరేటర్లకు గ్రేడ్ సెలక్షన్ టెస్ట్‌ను గురువారం నిర్వహించారు. బీ– కేటగిరీ నుంచి ఏ పదోన్నతి కల్పించేందుకు నిర్వహించిన టెస్ట్‌లో 56 మంది పాల్గొన్నారు. ఓసీపీ–1 అధికారి రాజశేఖర్, ఏరియా ఇంజినీర్ శేఖర్‌బాబు, ప్రాజెక్టు ఇంజినీర్ ఉదయ్ భాస్కర్, ఆర్జీ–2 పర్సనల్ డీజీఎం అనిల్‌కుమార్, ఆర్జీ–1 పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న రాముడు

యైటింక్లయిన్‌కాలనీ: ఉచిత పాలిసెట్ శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ–ఏరియా ఎస్ఓటు, ఆఫిసియేటింగ్ జీఎం రాముడు అన్నారు. గురువారం యైటింక్లయిన్‌కాలనీ సెక్టర్–3 సింగరేణి పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత పాలిసెట్ శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. సింగరేణి సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగుల పిల్లల కోసం ఉచిత పాలిసెట్ శిక్షణ తరగతులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. నిమ్ డీజీఎం ఎస్టీ ఎం.హుస్సేన్, డీవైపీఎం వంశీధర్, పాఠశాల హెచ్ఎం సందర్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.